# ముంబయి (చాట్) భేల్

అంబల్ల జనార్దన్



# ముంబయి (చాట్) భేల్

అంబల్ల జనార్దన్

సుజంబ క్రియేషన్స్ ప్రై. లిమిటెడ్
బి–204, ధీరజ్ కిరణ్, చించోలి బందర్ రోడ్,
మాలాడ్ (పశ్చిమ), ముంబయి – 00 064.

**MUMBAI (CHAAT) BHEL**
*by*
***Amballa Janardhan***

*First Edition:*
November, 2010

© **Amballa Janardhan**

*DTP :* VEDIC GRAPHICS
Cell : 9491876218

*Cover Design* **&** *Printed at :*
**PRAKASH ARTS**
Pump House, Andheri (E),
Mumbai -400 093.
Mob.: 9819161614

PRICE : Rs. 60/-

*for Copies Please Contact :*

**Visalandhra Publishing House**
4-1-435, Bank Street, Vignan Bhavan,
Hyderabad - 500 003 and its Branches

**Sri Saraswathi Book Depot**
Opp: Worli BDD Chawls, No. 106, Plot No. 24-B,
Shop No.2, Sivaram S. Arutwar Marg,
Worli, Mumbai - 400 018., Tel: (022) 24929173
*and*

**Smt. Amballa Suvarna**
B/204, Dheeraj Kiran, II Floor
Chincholi Bunder Road, Near Infant Jesus School
Malad (West), Mumbai - 400 064, Phone : (022) 28751550
Mobile: 09987533225/ 09867667926/ 09619733225
e-mail: sujamba8@rediffmail.com & sujamba8@gmail.com

# కవి(పి)త్వంలోకి వెళ్ళేముందు....

మిత్రులారా! నమస్కారం. నేను ముఖ్యంగా కథకున్నైనా అడపా దడపా రాసినవి, ప్రచురింపబడినవి కొన్ని కవితలు కూడా ఉన్నాయి. అవి తెలుగు రాష్ట్రంలో ఉన్న మహామహులైన ఆంజనేయుల్లాంటి కవులతో పోలిస్తే కోతిగంతుల్లాంటివి.

బొంబాయి నానీలు, ముంబయి మువ్వలతో సవ్వడి చేసిన నేను ఇప్పుడు మీకు 'ముంబయి (చాట్) భేల్' తినిపించబోతున్నాను.

ఈ సంపుటిలో నేను చిన్నప్పటినుండి రాసిన పాటలు, గేయాలు, కవితలు అన్నీ ఉన్నాయి. భేల్ అంటేనే కలగా పులగం. భేల్ చాట్‌లోని వివిధ రకాల దినుసుల్లాగే నా ఈ భేల్ మిమ్మల్ని అలరిస్తుందనే నమ్మకం నాకుంది. అలా అని మిమ్మల్ని మొహమాట పెడుతున్నాననుకుంటారేమో? ఎంతమాత్రం కాదు. కాకి పిల్లకాకికి ముద్దు గదా!

నా ఈ సంపుటిపై నిర్మొహమాట విమర్శకై మీకు పూర్తి స్వేచ్ఛ ఉంది. అది నాకు రాస్తే సంతోషిస్తాను.

నా కవితలు ఇదివరకు వివిధ పత్రికల్లో, సంపుటాల్లో ప్రచురింపబడినా, అవి గుదిగుచ్చి నా ఈ షష్ఠిపూర్తి సంవత్సరంలో ఆవిష్కరించాలనే ఉబలాటం నన్నీ సంపుటి తీసుకురమ్మని తొందరపెట్టింది. దానికి పలు మిత్రులు ప్రోత్సహించారు. వారికి నా ధన్యవాదాలు.

అలాగే నా కథల అనువాద సంపుటాలు హిందీ, ఒరియా భాషలో రానున్నాయి. నా కథల మరాఠీ అనువాద సంపుటి చాలా ప్రజాదరణ పొందుతోంది. ఇటివలే నా కథల ఇంగ్లీషు అనువాద సంపుటి కుడా విడుదలైంది.

## కృతజ్ఞతలు

ముందుమాట రాసిన సినీకవి, దర్శకుడు డా॥ వడ్డేపల్లి కృష్ణ గారికి,

ఈ కవితలు తమ పత్రికల్లో ప్రచురించిన ఆయా సంపాదకులకు,

కవర్ డిజైన్ చేసిన శ్రీ ప్రకాశ్ గారికి

డి.టి.పి. చేసిన వేదిక్ గ్రాఫిక్స్ వారికి

చక్కగా ముద్రించిన ప్రకాశ్ ఆర్ట్స్ వారికి

ఎల్లప్పుడూ నా వెన్నంటి ఉండే కుటుంబ సభ్యులు: శ్రీమతి సువర్ణ, కుమారుడు కిరణ్‌కుమార్, చిన్నకుమార్తె రచన, పెద్ద కుమార్తె అరుణ, అల్లుడు శ్రీ మయూర్ నాయిక్, మనవలు సుమేర్, అవ్యక్త్‌లకు

నా ఈ రెండు దశాబ్దాల సాహితీ ప్రస్థానంలో ప్రోత్సహించి, చేయూతనందించిన మహానుభావులందరికీ పేరుపేరునా శతకోటి వందనాలు.

**- అంబల్ల జనార్దన్**

B/204, Dheeraj Kiran, II Floor
Chincholi Bunder Road,
Near Infant Jesus School,
Malad (West), Mumbai - 400 064,
Phone Resi : (022) 28751550
Mobile: 09619733225 / 09987533225 / 09867667926
e-mail: sujamba8@rediffmail.com & sujamba8@gmail.com

# మా అవ్వ

**బు**ల్లి పాదాలతో బుడి బుడి నడకలతో
బడికి పోవాల్సిన వయసులో
బాలకార్మికురాలిగా తన చిట్టి చేతులతో
వేలకు వేలు బీడీలు చుట్టిన అవ్వ!

పుట్టింట్లో మంచి స్థాయిలోనే పెరిగినా
మెట్టినింట్లోని అష్టకష్టాలకు, క్లిష్ట పరిస్థితులకూ
తల ఒగ్గని అవ్వ!

నాన్న వ్యాపారాల్లోని నష్టాలు పూడ్చడానికి
అహోరాత్రాలు రెక్కలు ముక్కలు చేసుకోవడమే కాక
పుట్టింటి వారిచ్చిన నగలు సైతం
త్యాగం చేసిన అవ్వ!

బీదరికంలో మగ్గుతున్న కుటుంబంలో
తాను పస్తులుండి తన ఏడుగురు పిల్లల
ఆకలి తీర్చడానికి అహర్నిషం తాపత్రయపడిన అవ్వ!

ఇంటికొచ్చిన వారు; వారు దగ్గరి బంధువులైనా
దూరపు చుట్టాలైనా, ఇరుగు పొరుగు వారైనా
భేదభావాల్లేకుండా ఆతిథ్యమిచ్చిన అవ్వ!

తాను వేలుముద్ర అయినా నేను పెద్ద అధికారిని కావాలని
పట్టుబట్టి మంచిబడిలో చేర్పించడమే కాదు
ఆ చదువుకు కావలసిన హంగులు కూర్చిన అవ్వ!

కాలేజీకి పంపడం వల్ల కాదని నాన్న చేతులెత్తేస్తే
దృఢ సంకల్పంతో నన్ను కాలేజిలో చేరమని
ప్రోద్బలపరచిన అవ్వ!

తన చివరి శ్వాస వరకూ ఏదో ఓ పని చేస్తూ
క్షణం విశ్రాంతి లేకున్నా , అలుపెరుగకుండా
మాకు స్ఫూర్తినిచ్చిన అవ్వ!

అవ్వా!
నా అణువణువూ నీ ఋణభారంతో నిండిపోయిందవ్వా!
నా విజయాలు, నా ఈ జీవితం అంతా నీ భిక్షేనవ్వా!

*(నేను మా అమ్మని అవ్వా అని పిలిచేవాణ్ణి)*

*(నేటి నిజం :: 16.7.2009*
*మా అమ్మ–పోరెడ్డి రంగయ్య సంపాదకత్వ సంకలనం :: 2009*
*దూరదర్శన్ – సప్తగిరి :: 16.7.2010)*

# కారుణ్యము తోడ మమ్ము కావుమా కళామతల్లి!

భరతమాత బిడ్డలం
ప్రవాసాంధ్ర సోదరులం
కారుణ్యము తోడ మమ్ము
కావుమా కళామతల్లి!

పోతన కలం నుండి
త్యాగరాజు గళం నుండి
అనుపమాన కళాకృతులు
సృష్టించిన కళామతల్లి! ॥భా॥

అనుభవం లేకున్నా
ఉత్సాహంతోడ మేము
నీ పాద సేవ చేయ
పూనితిమా కళామతల్లి! ॥భా॥

నీ హృదయాంబుధిలోని
కారుణ్యామృతము తోడ
మా స్నేహమండలిని
వర్ధిల్లజేయు తల్లి! ॥భా॥

*(జోడియా మాన్షన్, లోయర్ పరేల్ ముంబయిలోని మా సంస్థ*
*"ఆంధ్ర యువక స్నేహ మండలి" ప్రార్థన గీతం – 1965)*

# స్వాగతములు స్వాగతములు స్వాగతములు గురువులార!

స్వాగతములు స్వాగతములు స్వాగతములు గురువులార!
పదకొండేళ్ళు మాకు చదువు చెప్పిన మీకు
స్వాగతములు స్వాగతములు స్వాగతములు గురువులార!

మా జీవనసౌధమునకు గట్టి పునాది వేసి
అందులోని ఒక అంతస్తును మీరే పూర్తి చేసి
మిగతా భవనము కట్టు విధము తెలిపిన మీకు
స్వాగతములు స్వాగతములు స్వాగతములు గురువులార!

మాతో అడుగడుగు నడచి మాకు మంచి నడత నేర్పి
మేము చేసిన తప్పులు మన్నించి సరిదిద్ది
చదువుతో పాటు మంచి సంస్కారం నేర్పిన మీకు
స్వాగతములు స్వాగతములు స్వాగతములు గురువులార!

*(ముంబయిలోని ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ వారి ఉన్నత పాఠశాల, 1967 పదకొండో తరగతి బ్యాచ్ విద్యార్థులం, ఫిబ్రవరి 1967లో మా ఉపాధ్యాయులకు వీడ్కోలు పలికిన సందర్భంగా పాడిన పాట)*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Mumbai+Chaat+Bhel**

* * *